జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 12 జూలై 2026 సంపుటి : 14 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# వియత్నాంలో భారీ విషాదం

- ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక
- ప్రమాదంలో 15 మంది మృతి.. 21 మందికి అస్వస్థత
- ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం
- ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ.. సహాయక చర్యలు ముమ్మరం



వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న ఒక బోటు బోల్తా పడిన ఘటనలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 15 మంది భారతీయులు మరణించగా, 21 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వియత్నాంలోని ఫు క్వోక్ ద్వీపం సమీపంలో శనివారం ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, 32 మంది భారత పర్యాటకులు, ఒక ఫ్లైట్ అటెండెంట్, నలుగురు సిబ్బందితో కలిసి ప్రయాణిస్తున్న స్పీడ్‌బోట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సమీపంలోని ఇతర పర్యాటక బోట్లు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన 21 మందిని రక్షించి చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ విషాద ఘటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు.

## బరితెగించిన అక్రమ నిర్మాణాలు..
# జీవో-111కు తూట్లు



- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం.. సమగ్ర విచారణకు డిమాండ్
- చట్టవిరుద్ధ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

# తల్లిదండ్రులే తొలి ట్రాఫిక్ గురువులు




అల్వాల్ శ్రీ నారాయణ విద్యాభవన్‌లో 'అరైవ్ అలైవ్' ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

# పోక్సో కక్షతో నరమేధం...!







- ఒకే రాత్రిలో ఆరు హత్యలు..
- కేసు పెట్టిన కుటుంబంతో పాటు భార్య, ఇద్దరు చిన్నారులనూ కడతేర్చిన రాజ్‌కుమార్
- ఆరుగురిని చంపా.. నేనూ చనిపోతా' అంటూ తండ్రికి ఫోన్..
- పది బృందాలతో పోలీసుల వేట.. సీఐ, ఎస్సైపై సస్పెన్షన్..
- బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టు



# బాలకృష్ణ నగర్ సత్య నగర్ అభివృద్ధికి 14 కోట్లు నిధులు మంజూరు

## పరమేశ్వర్ రెడ్డి చొరవ ఆకార అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో మారబోతున్న వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రూపురేఖలు

**ఉప్పల్,జులై 12,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ మూడు నెలల ముందు చేపట్టిన "బస్తి బాట" కార్యక్రమంలో భాగంగా ప్రజలు కాలనీల్లో కరెంట్ స్తంభాలు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ రోడ్ల సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజల కష్టాలను చూసి చలించిన ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి సహకారం తో ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నారు. కష్టకాలంలో అండగా నిలిచినందుకు నిధుల వరదతో రుణం తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు ఆయనకు కొండంత అండగా నిలబడింది మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గం. అందులోనూ ఉప్పల్ ప్రజలు ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, కేవలం రేవంత్ రెడ్డి పై ఉన్న నమ్మకంతో, భారీ మెజారిటీని అందించి చరిత్ర సృష్టించారు, ఉప్పల్ ప్రజలు చూపించిన నిస్వార్థమైన ప్రేమే మన నియోజకవర్గానికి శ్రీరామరక్ష అయ్యింది! మనల్ని గుండెల్లో పెట్టుకున్న మన ముఖ్యమంత్రి ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి చొరవతో ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో కోట్ల నిధులను మంజూరు చేస్తున్నారు. ఈ అభివృద్ధి పరంపరలోనే, మన డివిజన్‌కు... ముఖ్యంగా మన బాలకృష్ణ నగర్‌కు కోట్ల రూపాయల బడ్జెట్‌తో ప్రతి గల్లీలో, ప్రతి సందులో అధునాతన రోడ్లు వేసేలా నిధులు విడుదలయ్యాయి. త్వరలోనే మన కాలనీల రూపురేఖలు పూర్తిగా మారిపోబోతున్నాయి! కృతజ్ఞతగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం మన ప్రాంతంపై ప్రత్యేక ప్రేమను చూపిస్తూ, కోట్ల నిధులు కేటాయించిన రేవంత్ రెడ్డి కి వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ప్రజల తరపున, కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ... మన నాయకుడి చిత్రపటానికి కృతజ్ఞతాపూర్వక పాలాభిషేకం చేయబోతున్నాం. "నాడు కష్టాల్లో అండగా ఉన్నాం.. నేడు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాం!" రాబోయే రోజుల్లో కూడా వెంకట్ రెడ్డి నగర్ డివిజన్, ఉప్పల్ నియోజకవర్గం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి, మన నాయకుడు రేవంత్ అన్నకు మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి కి కొండంత అండగా ఉంటాయని శపథం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా బాలకృష్ణ నగర్ ఫేస్ 1. ఫేస్ 2. ఫేస్ 3. కాలనీ అధ్యక్షులు కాసీం గౌడ్ తిక్క రెడ్డి వేణుగోపాల చారి శిబిరా కాలనీ అధ్యక్షులు మహమ్మద్ అశ్వక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లు గొలుసుల స్వామి కె స్వామి మేడ్చల్ జిల్లా సెక్రెటరీ బాలయ్య శంకర్ బాపిరెడ్డి నాగరాజు శ్రీనివాస్ చారి రామచంద్ర రావు బ్రహ్మయ్య శంభు చారి చిన్న నరసింహ రఘు ఉదయ్ మిరాజ్ అజయ్ ముత్యాల నరేష్ సతీష్ గుమ్మల భాను అశోక్ సిద్దులు రఘు ప్రకాష్ మహమ్మద్ గౌస్ భాష నవీన్ కృష్ణ వీరేష్ చంద్రమోహన్ జోసెఫ్ జాన్ కాలనీ మహిళలు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 11(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. సనది సోనీ - రూ . 60,000/- పెంతోట వెంకటేశ్వర్లు - రూ 37,500/-లిబొండాడ రాజు - రూ60,000/- మరోజు పద్మ - రూ 41,000/- జులా స్రవంతి- రూ 60,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ........ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్, డీసీసీ సెక్రటరీ కమిటీ సభ్యులు ఎండి లాయక్, గణేష్, 285 డివిజన్ అధ్యక్షులు గడ్డం స్వాతిక రాజేందర్ రెడ్డి, 277 డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, 296 డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**ఉద్యమాలకు సిద్ధం కావాలి**
**ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన**
**15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా**
**ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలకు శ్రీకారం**
**షాద్‌నగర్ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతల వెల్లడి**




**కొత్తూర్ జులై 11 (ప్రజా జ్యోతి)**ంజర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి మాట్లాడారు.

**13న కలెక్టరేట్ వద్ద నిరసన..**

జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు ఉదయం 9 గంటలకు షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు.

**15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ ఈ నెల 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**హెల్త్ కార్డులు అమలు కావడం లేదు**

జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఆశలు చూపి, తర్వాత ఆ ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు.

**అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి**

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు లేక బస్ పాస్‌లు పొందడంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పెన్షన్, ఫీజు రాయితీపై డిమాండ్**

జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలు

టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాల్గొన్న నాయకులు

ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సభ్యులు రాకేష్, కృష్ణ, మహేష్, శివకుమార్, మల్లేష్, రాజు, శేఖర్, వారణాసి జగన్, దిర్శనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురం డివిజన్‌లో రూ.37 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజా జ్యోతి )** గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లో అంతర్గత రహదారుల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.37 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాదేవపురం డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేలా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుచ్చిరెడ్డి తో పాటు మహాదేవపురం జనరల్ సెక్రటరీ ప్రసాద్ దుగ్యాల, ఉపాధ్యక్షులు రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, దిలీప్ కుమార్, మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదగిరి చారి, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, రాము, అక్షర జ్యోతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మ, కాలనీవాసులు మరియు పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజా జ్యోతి )** 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్రాయి గ్రామానికి ఆధ్యాత్మిక రక్షణ కల్పించే పవిత్ర చిహ్నమని, గ్రామ ఐక్యతకు, శాంతి, సౌభాగ్యాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మన పూర్వీకుల సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని, సమాజంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పుతాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లు.. ఆనందకర బాల్యం

## - రుద్రంపూర్‌లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

**కొత్తగూడెం :** పిల్లల్లో నులి పురుగుల సమస్యను నివారించి, వారి ఆరోగ్యవంతమైన ఎదుగుదలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూలై 13న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయనుంది. ఇందులో భాగంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఏ.నాగ కుమారి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నులి పురుగులు కలుషిత ఆహారం, నీరు, పరిశుభ్రత లోపం వల్ల శరీరంలోకి ప్రవేశించి పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, కడుపు నొప్పి, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలకు దారితీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు ఆరోగ్య శాఖ సూచించిన మేరకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఆరోగ్య నిపుణులు సూచించిన ముఖ్య జాగ్రత్తల్లో భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవడం, గోళ్లను శుభ్రంగా



ఉంచుకోవడం, చెప్పులు ధరించడం, మరుగుదొడ్లను వినియోగించడం, సురక్షితమైన తాగునీరు సేవించడం, ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసి, మూతపెట్టి ఉంచడం ఉన్నాయి. అలాగే నులిపురుగుల నివారణ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, అవి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. "ఆరోగ్యకరమైన అలవాట్లు ? ఆనందకర బాల్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ సుభద్రమ్మ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సత్యవతి, టీచర్ రాజరాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ లో పగిలిన తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

కొనసాగుతున్న పనులను పరిశీలించిన జిల్లా గణేష్ నేత

**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి అల్విన్ కాలనీ 124వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో పగిలిపోయిన తాగునీటి పైప్‌లైన్ కారణంగా పెద్దఎత్తున నీరు రోడ్డుపై వృథాగా ప్రవహిస్తూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యను కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ నేత నీటి సరఫరా శాఖ అధికారులతో మాట్లాడి పరిస్థితిని వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే మరమ్మతు బృందాలను సంఘటనా స్థలానికి పంపించి పైప్‌లైన్ మరమ్మతు పనులను ప్రారంభించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని జిల్లా గణేష్ నేత స్వయంగా సందర్శించి పరిశీలించారు. మరమ్మతు పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే గాంధీ ప్రధాన లక్ష్యమని, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించేందుకు కృషి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానికులు తమ సమస్యపై వెంటనే స్పందించి మరమ్మతు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే గాంధీ, జిల్లా గణేష్ నేత, అలాగే నీటి సరఫరా శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన సమస్య పరిష్కారమవుతుండటంతో హనుమాన్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా చిన్నగాలోల రాజు నియామకం



**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** :భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడి గా చిన్నగాలోల రాజును అధిష్టానం నియమించింది. శుక్రవారం బీజేపీ పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనివల్లి శ్రీనివాస్ రెడ్డి రాజు కి నియామక పత్రం అందజేసి అయన మాట్లాడుతూ రాజు లాంటి యువనాయకులు డివిజన్ లోని పార్టీ నాయకులతో కలిసి మెలిసి పని చేస్తూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ లో బీజేపీ జెండా ఎగరవేయాలని తెలిపారు. పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని వివరించారు. అధ్యక్షుడు గా నియమక పత్రం అందుకున్న అనంతరం రాజు మాటాడుతూ తన పై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతను అప్పగించినందుకు అధిష్టానానికి ధన్యవాదములు తెలిపి, తప్పకుండ నెరవేర్చి డివిజన్ లో బీజేపీ జెండా ఎగరడవేసేలా కృషి చేస్తానని తెలిపారు

# వార్తలు చదువుతున్నది..తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు

సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ పదో రోజు వినూత్నంగా నిరసన...10వ రోజు ఉద్యమం ఉధృతం



**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)**: ప్రైవేటు వ్యక్తుల బారి నుంచి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను కాపాడుకునేందుకు విద్యార్థుల ప్రారంభించిన నిరసన పది రోజులు దాటిన ఉధృతి తగ్గలేదు. శనివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ జర్నలిజం విభాగం విద్యార్థులు, భాషా శాస్త్ర, జ్యోతిష్యం విభాగం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్ హెచ్చరించారు. విద్యార్థులు గల మెత్తితే.. కబ్జాదారులే పారిపోరా అంటూ జర్నలిజం విద్యార్థులు పాటలు పాడుతూ, వార్తలు చదువుతూ, కవితల రూపంలోనూ తమ నిరసన తెలిపారు. స్టూడియో రూపంలో ఓ సెట్ ను అక్కడే వేసి ఆకట్టుకున్నారు. శనివారం రోజు ముఖ్యంశాలు అంటూ తెలుగు యూనివర్సిటీలో జరుగుతున్న ఉద్యమాలను తెలియజేశారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు, తెలుగు వర్సిటీతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న డాక్టర్ షేక్ హసీనా మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీ కాపాడుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలి అన్నారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని చెప్పారు. ఇటువంటి యూనివర్సిటీకి బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్ లే కాదు.. ఇంకో క్యాంపస్ ఏర్పాటు చేసినా తక్కువే అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆవేదనను ఆందోళనను అర్థం చేసుకొని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సరస్వతీ దేవాలయాన్ని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు. ఇదే యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు నేర్పిన జయదీర్ తిరుమలరావు కూడా విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆద్య కళ అంటే తమకు గౌరవమేనని, దానికి మేం వ్యతిరేకం కాదు కానీ, దయచేసి యూనివర్సిటీ జోలికి రావద్దని విన్నవించారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితిలో జరిగిన

ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాష శాస్త్ర, జ్యోతిష్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** : ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరిగిన సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా లోని "సీతమ్మ చాపల పులుసు హోటల్లో" పప్పు అనే కార్మికుడు హోటల్లో పని చేసేవారు. హోటల్ యజమాన్యం పప్పుకి గత నెల వేతనం రావాల్సి ఉండగా సీతమ్మ చాపల పులుసు హోటల్ యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారు. అడిగి అడిగి విసుగు చెందిన పప్పు అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మూసాపేట్ చౌరస్తా లో ఉన్న హోటల్ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు పప్పు కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు పప్పు మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# బీటెక్-26 విద్యార్థులకు కేఎల్‌హెచ్ క్యాంపస్‌లలో ఘన స్వాగతం




**హైదరాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి)**: కేఎల్ డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయానికి చెందిన కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్, కేఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లలో బీటెక్-2026 విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొనేరు లక్ష్మణ్ హవీష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అజీజ్‌నగర్ క్యాంపస్‌లో టీసీఎస్ ప్రాంతీయ అధిపతి శ్రీకాంత్ సురంపూడి, టెక్ మహీంద్రా హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ డా.రవిచంద్ర జి, వెల్స్ ఫార్గో టెక్నాలజీ డైరెక్టర్ శ్రీనివాస్ అరవాల విద్యార్థులకు పరిశ్రమ అవసరాలు, కెరీర్ నైపుణ్యాలపై మార్గనిర్దేశం చేశారని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించినట్లు చెప్పారు. అజీజ్‌నగర్ ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ, బాచుపల్లి ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి విశ్వవిద్యాలయ విద్యా విధానం, వసతులు, పరిశోధన, ఉపాధి అవకాశాలపై వివరించారని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామి కావాలి

కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున




**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** : అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామి కావాలని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున అన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ అధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 1,2,4,7 బూత్ నెంబర్లలో బిఎల్ఓ లతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం కావేటి నాగార్జున మాట్లాడుతూ అవసరమైన దరఖాస్తు పత్రాలను సక్రమంగా నింపి ఈ నెల 15వ తేదీలోపు సమర్పించాలని ప్రజలను కోరారు. అలాగే ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి అత్యంత అవసరమని తెలియజేశారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి లభించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడానికి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం సామాజిక బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని పేర్కొన్నారు.

# ఎస్,వి,మండి బిర్యాని ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జులై12,(ప్రజా జ్యోతి)**: ఉప్పల్ మెయిన్ రోడ్ లో ఎస్ వి మండి బిర్యాని ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సూచించారు. ఈ కార్యక్రమం లో యజమానులు,నీల వెంకటేష్, మామిళ్ళ సాయి, మామిళ్ళ చందర్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్ సుక్క జీవన్,రంగుల శేఖర్ ముదిరాజ్, బజార్ నవీన్ గౌడ్, బిట్కర్ శివ,ఇతరులు పాల్గొన్నారు,

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తి అంకితభావంతో పనిచేస్తా

డీసీసీ కార్యదర్శిగా నియామకానంతరం ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన శిరీష సత్తూర్



**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ మర్యాదపూర్వకంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ని, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ని వేర్వేరుగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి డీసీసీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి శిరీష సత్తూర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శిరీష సత్తూర్‌కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, పోసాల రాజు, కనక రెడ్డి, ముత్యం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ఎవరు కోల్పోకుండా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలి

సర్ ప్రక్రియను విజయవంతం చేయాలి..కాంగ్రెస్ శ్రేణులకు బండి రమేష్ పిలుపు



**కూకట్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి)** : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నెం.4, మోతీనగర్ డివిజన్ అవంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, బీఎల్‌ఏ సభ్యుడు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సర్ ప్రక్రియ విజయవంతం అయ్యేలా సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బాబు, రాఘవేందర్, శ్రీనివాస్, మన్నె గోపాల్ చౌదరి, రాజేష్, అరవింద్, దినేష్, గంధం రాజు, బాబ్జి, తూము మనోజ్, మక్దూం, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, సంధ్య, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ డివిజన్‌లో సర్ పై అవగాహన సదస్సు

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి

బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్



**బాలానగర్, జూలై 11 (ప్రజా జ్యోతి)** :కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను వివరించడంతో పాటు, ఏజెంట్లకు ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో బాలానగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ 44 బూత్‌ల బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో చిల్డ్రన్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్

రూ.1.80 కోట్లతో నిధులతో 2600 గజాల స్థలంలో ఏర్పాటు



**ఉప్పల్,జులై 12,(ప్రజా జ్యోతి)**: ఉప్పల్ భగాయత్‌కు సీఎం రేవంత్‌రెడ్డి మరో వరాన్ని ప్రకటించారు. రూ.1.80 కోట్ల నిధులతో 2600 గజాల స్థలంలో చిల్డ్రన్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్ ను ఏర్పాటు చేయనున్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చిల్డ్రన్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్ కోసం పలుమార్లు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణరెడ్డి ని కలిశారు. భగాయత్‌లో పార్కు ను ఏర్పాటు చేయాలని కోరడం తో ఎట్టకేలకు నిధుల మంజూరు తో పాటు స్థలాన్ని కూడా కేటాయించారు. చిల్డ్రన్స్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్ కలిగే ప్రయోజనాలు,రోడ్డు భద్రతపై అవగాహన..పాఠశాల విద్యార్థులకు, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు చిన్న వయసులోనే రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పిస్తారు.

ప్రాక్టికల్ గా నమూనాలతో శిక్షణ.ఇక్కడి క్లాస్ రూమ్‌లో థియరీ క్లాసులతో పాటు నిర్మించే రోడ్లు, సిగ్నల్స్, జంక్షన్ల నమూనాల ద్వారా పిల్లలకు రోడ్డును ఎలా దాటాలో, సిగ్నల్స్ ఎలా పాటించాలో ప్రాక్టికల్‌గా నేర్పిస్తారు.బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ ప్రయాణ అలవాట్లను నేర్పడం ద్వారా భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడానికి ఈ పార్క్ ఉపయోగపడుతుంది.

# అల్వాల్ ప్రజలకు చేరువలో రిజిస్ట్రేషన్ కార్యాలయం లక్ష్యం..!

బాలభవన్ భవనాన్ని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూలై 11 ప్రజా జ్యోతి** అల్వాల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనం (బాలభవన్)ను పరిశీలించారు.

ఈ పరిశీలనలో పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, ఏఈ స్ఫూర్తి, జిల్లా రిజిస్ట్రార్ అధికారి అశోక్ కుమార్, యాదగిరి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు. భవనం పరిస్థితి, అందుబాటులో ఉన్న వసతులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా దానిని వినియోగించే అవకాశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూ, ప్రస్తుతం ఖాళీగా ఉన్న బాలభవన్ భవనాన్ని అల్వాల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే అల్వాల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భవనాలను సద్వినియోగం చేయాలనే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆలోచనకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరితగతిన రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

# హెల్ప్‌డెస్క్ సేవలు వినియోగించుకోండి

ఎస్ఐఆర్ ఫారాలను త్వరగా సమర్పించాలి
మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి




**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం మున్సిపల్ కమిషనర్ బి యాదగిరితో కలిసి కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్‌డెస్క్, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని ప్రతి అర్హుడు ఓటరు తమ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు గడువులోగా తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆదివారం కూడా హెల్ప్‌డెస్క్‌తో పాటు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్లు ఉమేందర్, వెంకటేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనాలికా 30 ఏళ్ల ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయి




**హైదరాబాద్** భారతదేశపు నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్, పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఉన్న తన ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత ట్రాక్టర్ తయారీ ప్లాంట్ నుండి ఇటీవల తన 20 లక్షలవ ట్రాక్టర్‌ను ఘనంగా విడుదల చేసింది. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలతో రైతు-కేంద్రీకృత పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కంపెనీ యొక్క 30 ఏళ్ల ఘనమైన వారసత్వంలో ఈ కొత్త విజయం ఒక శక్తివంతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది.వేడుకల కార్యక్రమంలో తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ డాక్టర్ అమృత్ సాగర్ మిట్టల్ మాట్లాడుతూ “పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఉన్న మా ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత ట్రాక్టర్ తయారీ ప్లాంట్‌లో, మా వారసత్వానికి ప్రతీక అయిన 20 లక్షల ట్రాక్టర్ల ఉత్పత్తి మైలురాయిని జరుపుకుంటున్న ఈ క్షణం మాకు చాలా భావోద్వేగభరితంగా ఉంది. ఈ విజయం మమ్మల్ని విశ్వసించిన లక్షలాది మంది రైతులకు చెందుతుంది, మరియు వ్యవసాయానికి మరింత ఉజ్వల భవిష్యత్తును నిర్మించడాన్ని స్ఫూర్తినిస్తుంది అన్నారు.

# కంటోన్మెంట్ తెలంగాణ ఉద్యమకారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం

ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కమిటీతో సమావేశానికి తీసుకెళ్తానని హామీ



**బోయిన్ పల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో శనివారం కంటోన్మెంట్‌లోని తెలంగాణ ఉద్యమకారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు తమ పోరాట అనుభవాలను ఎమ్మెల్యేతో పంచుకుంటూ, గత ప్రభుత్వం తమకు తగిన గుర్తింపు ఇవ్వలేదని, ప్రస్తుతం అయినా న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్లు లేదా ఇంటి స్థలాలు, నెలవారీ పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఉద్యమకారుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, సోమవారం ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి కంటోన్మెంట్‌కు చెందిన ఉద్యమకారులందరినీ తానే స్వయంగా తీసుకెళ్తానని తెలిపారు. ప్రతి అర్హుడైన ఉద్యమకారుడికి ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రభుగుప్తా, పి.డి. అశోక్, గంధం దయామణి, మణిరామ్, మురళీకృష్ణ, సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజబొల్లారంలో ఘనంగా సీతారామ చంద్రుల కల్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, జూలై 11 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ 6వ వార్డు రాజబొల్లారం గ్రామంలోని శ్రీ హనుమాన్ సమేత సీతారామస్వామి దేవాలయంలో సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవం, దేవాలయ నాల్గవ వార్షికోత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చేమకూర మల్లా రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కౌన్సిలర్ ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ఎల్లంపేట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మనిషి బాధ్యత

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** పేదల ఆకలితీర్చడం అత్యున్నత సేవ అనే మాటకు హోప్ ఫౌండేషన్ అక్షరాలా రూపం ఇస్తోందని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. శనివారం చందానగర్ హుడా కాలనీలో హోఫ్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద 192వవారం అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. వేలాది మంది అన్నదార్తులకు రుచికరమైన బోజనం వడ్డించడం జరుగుతుందన్నారు. 2018 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పటి నిబంధనల మధ్య వలస కూలీలు, రోడ్డుపై జీవించే వారికి అన్నం అందుతుందన్నారు. ఎండ, వాన, చలి, ఏదైనా సరే శనివారం రాగానే చందానగర్లో వంట మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు, వచ్చినవారందరికి కుల, మత, ప్రాంత వివక్ష లేకుండా బోజనం వడ్డించడం జరుగుతుందన్నారు.ఆకలితో ఉన్న వాడికి అన్నం పెట్టడం మనిషి బాధ్యత అన్నారు. ఆ బాధ్యతను హోప్ ఫౌండేషన్ ద్వారా నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఎంఈఎస్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ఏళ్ల తరబడి ఎదురుచూసిన నీటి పైప్‌లైన్ పూర్తి... మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు



**అల్వాల్, జూలై 11 (ప్రజా జ్యోతి)** ఏళ్లుగా న్యూ ఎంఈఎస్ కాలనీ ప్రజలను వేధిస్తున్న తాగునీటి కొరత సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం విజయవంతంగా పూర్తవడంతో స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. దీంతో ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ముగింపు పలికినట్లైంది.ఈ పనులు పూర్తికావడం ద్వారా కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో కీలక అడుగు పడిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య పరిష్కారంతో తమ కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , అలాగే సంబంధిత అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన సేవాభావంతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: ఏసీపీ గోపాల కృష్ణమూర్తి

సీఎంఆర్ హైస్కూల్ ఇన్వెస్టిట్యూర్ వేడుకల్లో విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, ట్రోఫీల ప్రదానం



**బోయినపల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజంలో ఆదర్శప్రాయంగా ఎదగాలని బేగంపేట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) గోపాల కృష్ణమూర్తి అన్నారు. శనివారం బోయినపల్లిలోని సీఎంఆర్ హైస్కూల్‌లో నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి సీఎంఆర్ పాఠశాలల సెక్రటరీ సౌజన్య రెడ్డి, డైరెక్టర్ ఎస్.కె. రెడ్డి గౌరవ అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ద్వారా ఏసీపీ గోపాల కృష్ణమూర్తికి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు వివిధ విద్యార్థి నాయకులుగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు, ట్రోఫీలు ప్రదానం చేసి అభినందించారు. అలాగే పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జట్టుకు విజేత ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు.నాయకత్వం కేవలం రాజకీయ రంగానికే పరిమితం కాదని, విద్య, ఉద్యోగం, సేవా కార్యక్రమాలు, సామాజిక రంగం సహా ప్రతి విభాగంలోనూ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు తమ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఇలాంటి ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ సునీత, నుస్రత్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్,జూలై12,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కుమారి సంస్కృతి ముదాల్కర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది.రంగ పూజ,గణపతి తాళం, వినాయక కౌతం, బ్రహ్మాంజలి, పుష్పాంజలి, రరవెను గోపా బాల, మూషిక వాహన, శివాష్టకం, శివ శివ తరంగం, నవదుర్గ నృత్య రూపకం అంశాలను కళాకారులూ ప్రాణవికా, ఐశ్వర్య, సాన్విక, లక్ష్మి సహస్ర, ఆశ్రిత, శ్రీనిధి రెడ్డి, శ్రీవల్లి, శ్రీలస్య, శ్రేయ, సుమాంజలి , అంజలి, బ్రాహ్మణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు డాక్టర్ పసుమర్తి శేషు బాబు వాణి రమన,శ్రీలత నారపురాజు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# ఆయుర్వేద ఉత్పత్తులపై వినియోగదారుల మొగ్గు



**హైదరాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి) :** డైఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ), ఇథిలీన్ గ్లైకాల్(ఈజీ) వంటి విషపూరిత రసాయనాలతో కలుషితమైన దగ్గు సిరప్‌లపై వచ్చిన నివేదికల నేపథ్యంలో వినియోగదారుల్లో భద్రతపై అవగాహన పెరిగిందని వైద్య సుజాత చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో సిరప్‌ల నాణ్యత, భద్రతను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చిందన్నారు. తులసి, ములేఠీ, సొంత్, బనఫ్షా వంటి ఔషధ మూలికలతో తయారయ్యే ఆయుర్వేద దగ్గు సిరప్‌లపై వినియోగదారుల విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. భద్రత, నాణ్యత, ప్రభావశీలతపై పెరుగుతున్న దృష్టి కారణంగా ఆయుర్వేద ఫార్ములేషన్లకు ఆదరణ లభిస్తోందన్నారు. మందులను ఎల్లప్పుడూ విశ్వసనీయ వనరుల నుంచే కొనుగోలు చేసి, లేబుల్‌పై ఉన్న సూచనల ప్రకారం లేదా రిజిస్టర్డ్ వైద్య నిపుణుల సలహాతో మాత్రమే వినియోగించాలని సూచించారు.

# నేతాజీ నగర్ లో పర్యటించిన ఎమ్మార్వో

ఇంటి ఇంటికి తిరిగి ఓటర్ నమోదు చేయాలని కోరిన బేరీ రాశీచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్తీలో చాలా మంది నిరుపేదలు నివసిస్తున్నారు. కాబట్టి వారికి చదువు రాకపోవడంతో ఫారాలు నింపడం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కాలని అధ్యక్షుడు బేరి రాశీచందర్ యాదవ్ అన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఆయన కోరిక మేరకునేతాజీ నగర్ కాలనీలో ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి కాలనీలో పర్యటించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని బిఎల్ఎ, బిఎల్ఓ లకు వివరించారు. కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సహకరించాలని, ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తూ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలన్నారు. అవసరమైతే అధికారుల ను పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి దీపక్ కుమార్, బి ఎల్ ఓ పరమేష్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, బుడగ జంగాల పంతం వెంకటేష్, పంతం శీను, నాగపురి నగేష్ యాదవ్, ఎండి జాఫర్, శివ యాదవ్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సోదరుల యోజన నాయకులు పాల్గొన్నారు ఓటు మన హక్కు ఓటు నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి బేరి రామచందర్ యాదవ్ కోరారు.

# మీరు తీసుకునే ఔషధాలు విషమా?
# గుర్తించేది మీ అప్రమత్తతే

**మందులు కొనేప్పుడు తగు జాగ్రత్తలు తప్పనిసరి**

**అనుమతిపొందిన ఔషధ దుకాణంలోనే మందులు కొనండి... రసీదు తప్పనిసరిగా తీసుకోండి... మీ ఆరోగ్యాన్ని మీరే భద్రపరచండి.**

**రాంపల్లి, జూలై 11,(ప్రజాజ్యోతి)** మనిషికి ఉన్న సంపదల్లో అత్యంత విలువైనది ఆరోగ్యం. ఆ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను వైద్యులు సూచించే ఔషధాలు నిర్వర్తిస్తాయి. ఒక చిన్న మాత్ర, ఒక చెంచా సిరప్, ఒక ఇంజెక్షన్ ఎన్నో ప్రాణాలను కాపాడగలదు కానీ అదే ఔషధం నకిలీగా, కల్తీగా లేదా మోసపూరితంగా తయారైతే అది వ్యాధిని తగ్గించడం కాదు, ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టి విషంగా మారుస్తుతుంది. అందుకే ఔషధాన్ని కొనుగోలు చేయడం అనేది సాధారణ చర్య కాదని, అది ప్రాణాలకు సంబంధించిన అత్యంత బాధ్యతాయుతమైన నిర్ణయమని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. నకిలీ ఔషధాల ముప్పు నేడు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమ వ్యాపారులు నకిలీ ఔషధాలను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టి వాటిని దవాఖానాలకు, మందుల షాప్ లకి పంపించి కోట్ల రూపాయలు సంపాదిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. బయటకు అసలు ఔషధంలా కనిపించే ఈ నకిలీ మందులు లోపల మాత్రం ప్రయోజనం లేని పదార్థాలతోనో, నాసిరకం రసాయనాలతోనో లేదా శరీరానికి హానికరమైన పదార్థాలతోనోతయారవుతుంటాయి. ఫలితంగా రోగం తగ్గకపోవడమే కాకుండా ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది.

చికిత్సను విఫలం చేసే ప్రమాదం జ్వరం, దగ్గు వంటి సాధారణ వ్యాధుల నుంచి గుండెజబ్బులు, మధుమేహం, క్యాన్సర్, క్షయవ్యాధి వంటి ప్రాణాంతక వ్యాధుల వరకు ప్రతి చికిత్సలో సరైన ఔషధం అత్యంత కీలకం. అలాంటి సందర్భాల్లో నకిలీ లేదా కల్తీ ఔషధాలు వాడితే చికిత్స పూర్తిగా విఫలమవుతుంది. కొన్నిసార్లు రోగి పరిస్థితి మరింత విషమిస్తుంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, మెదడు వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువ. అంతేకాదు, నాణ్యతలేని సూక్ష్మజీవ నిరోధక ఔషధాలను వాడడం వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు వాటికి ప్రతిఘటనను పెంపొందించుకొని భవిష్యత్తులో అసలు యాంటీబయాటిక్ మందులు కూడా పనిచేయని పరిస్థితి ఏర్పడుతుంది. ఇది వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సమాజ ఆరోగ్యానికి కూడా తీవ్రమైన ముప్పు. ప్రజల అప్రమత్తతే రక్షణ నకిలీ ఔషధాల వ్యాపారం పెరగడానికి అధిక లాభాల ఆశ, ప్రజల్లో అవగాహన లోపం, చట్టాలను ఉల్లంఘించే దురాశ, చౌక ధరలకు మందులు కొనాలనే వినియోగదారుల మనస్తత్వం వంటి అనేక కారణాలు ఉన్నాయి. కొంతమంది అనుమతి లేని వ్యక్తులు, చట్టబద్ధమైన అర్హతలు లేని విక్రేతలు కూడా ఈ అక్రమ వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం.

ప్రతి ఒక్కరూ పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు:

- అనుమతిపొందిన ఔషధ దుకాణంలోనే మందులు కొనుగోలు చేయాలి.
- ప్రతి కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి.
- తయారీ తేదీ, గడువు తేదీ, విడత (బ్యాచ్) సంఖ్య, తయారీ సంస్థ వివరాలు పరిశీలించాలి.
- ప్యాకింగ్‌లో ఏవైనా లోపాలు ఉంటే కొనుగోలు చేయకూడదు.
- మందు రంగు, ఆకారం, వాసన లేదా రుచి గతంలో వాడిన దానికంటే భిన్నంగా అనిపిస్తే వెంటనే వైద్యుడు లేదా ఔషధ నిపుణుడిని సంప్రదించాలి.
- అసాధారణంగా తక్కువ ధరకు విక్రయించే మందుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- వైద్యుని సలహా లేకుండా మందులను మార్చకూడదు.
- అనుమానాస్పద ఔషధాల గురించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

చట్టం కఠినమే... కానీ అప్రమత్తత ఇంకా గొప్పది

మన దేశంలో ఔషధాల తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయం



అన్నీ కఠినమైన చట్టాల ఆధీనంలో కొనసాగుతున్నాయి. నకిలీ, కల్తీ, మోసపూరిత ఔషధాలను తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం తీవ్రమైన నేరం. అలాంటి నేరాలకు కఠినమైన కారాగార శిక్షలు, భారీ జరిమానాలు, లైసెన్సుల రద్దు వంటి శిక్షలు అమలులో ఉన్నాయి.

అయినప్పటికీ చట్టాల కంటే ప్రజల అప్రమత్తతే ఈ దుర్మార్గాన్ని అరికట్టే గొప్ప ఆయుధం. ప్రభుత్వం, వైద్యులు, ఔషధ నిపుణులు, ఔషధ వ్యాపారులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే నకిలీ ఔషధాల ముప్పును పూర్తిగా నిర్మూలించగలుగుతాము. చివరగా

మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి మనిషి మొదటి బాధ్యత. ప్రాణాలను రక్షించే ఔషధాన్ని ఎన్నుకునే సమయంలో నిర్లక్ష్యానికి ఏమాత్రం తావివ్వకూడదు. చౌక ధరకు ఆశపడకుండా నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. అనుమతిపొందిన ఔషధ దుకాణంలోనే మందులు కొనుగోలు చేయాలి. రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమానం వచ్చిన ప్రతిసారి ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలి ఇది ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి.

ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్
అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం.
ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం.సీనియర్ విద్యావేత్త, ఐ.పీ.జీ.ఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత.

# తల్లిదండ్రులే తొలి ట్రాఫిక్ గురువులు

**అల్వాల్ శ్రీ నారాయణ విద్యాభవన్‌లో 'అరైవ్ అలైవ్' ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం**



**అల్వాల్, జూలై 11 ప్రజా జ్యోతి**రహదారి భద్రతపై చిన్నారుల్లో బాధ్యతాయుతమైన అవగాహన పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని ట్రిముల్గెర్రీ ట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) జి. శంకర్ రాజు పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్, ట్రాఫిక్-1 డీసీపీ శ్రీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా "తల్లిదండ్రులే తొలి ట్రాఫిక్ గురువులు" అనే అంశంపై శనివారం అల్వాల్ గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీలోని శ్రీ నారాయణ విద్యాభవన్ పాఠశాలలో తల్లిదండ్రులకు ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లతో వాహనాలు నడిపించడం, ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్), డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించడం, ట్రాఫిక్ సిగ్నళ్లను పాటించడం, లేన్ క్రమశిక్షణను అనుసరించడం వంటి రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. చట్టబద్ధమైన వయస్సు పూర్తి చేసి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహనాలు నడిపేందుకు అనుమతించవద్దని సూచించారు. పిల్లలు తమ తల్లిదండ్రులను అనుకరిస్తారని, అందువల్ల పెద్దలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే పిల్లల్లోనూ బాధ్యతాయుతమైన రహదారి భద్రతా సంస్కృతి అలవడుతుందని తెలిపారు.అంతరంగిక చర్చలో పాల్గొన్న తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రిముల్గెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, శ్రీ నారాయణ విద్యాభవన్ అధ్యక్షుడు పి.బి. రవీంద్రనాధన్, జనరల్ సెక్రటరీ ఒ కరస్పాండెంట్ ఎం. పద్మనాభన్, ఎడ్యుకేషనల్ సెక్రటరీ శ్రీమతి రీనా విజయచంద్రన్, ప్రిన్సిపాల్ కె.వి. రాఘవాచార్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతోనే అన్ని మండలాల అభివృద్ధి

**చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం**

**రెవెన్యూ నిధుల సాధనలో ఎమ్మెల్యే మార్క్.. షాద్‌నగర్‌కు రూ.100 కోట్లకు పైగా హెచ్ఎండీఏ నిధులు**

**కొత్తూర్ జులై 11 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఒక ప్రకటనలో కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని రోడ్లు,ప్రభుత్వ భవనాల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజం:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసమే కొత్త మండలాలను ఏర్పాటు చేసిందే తప్ప,వాటికి కావాల్సిన మౌలిక వసతులను,ప్రభుత్వ కార్యాలయాలను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు.అధికారులు కూర్చోవడానికి సరైన భవనాలు లేక,ప్రజలు పనుల కోసం తీవ్ర ఇబ్బందులు పడితే గత పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు.

**మారబోతున్న నందిగామ, చౌదరిగూడ ముఖచిత్రం:**

మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,ముఖ్యమంత్రి సహకారంతో హెచ్ఎండీఏ (ఎవీణాూ) నుండి రూ.100 కోట్లకు పైగా నిధులను నియోజకవర్గానికి తీసుకురావడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**ఈ విడతలో మంజూరైన ప్రధాన నిధుల వివరాలు**

నర్సప్పగూడ--నందిగామ డబుల్ రోడ్డుకు: రూ.7.30 కోట్లు,లాల్‌పహాడ్--చౌదరిగూడ డబుల్ రోడ్డుకు: రూ.7.50



కోట్లు,నందిగామ తహసీల్దార్ కార్యాలయ నూతన భవనానికి: రూ.2.20 కోట్లు,త్వరలోనే ఈ పనులన్నీ ప్రారంభం కానున్నాయని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడం ఖాయమని చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీవో--641 రద్దు చెయ్యాలి

జులై -13న సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి
కొత్తూరు మండల లంబాడి హక్కుల పోరాట సమితి నుంచి బిచ్య నాయక్ పిలుపు
డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
బంజారా యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు



**కొత్తూర్ జులై 11 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన జీవో--641ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,ప్రజల హక్కులు గ్రామాల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరుతూ జూలై 13న నిర్వహించే చలో సీఎం క్యాంప్ కార్యాలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తూరు మండల లంబాడి హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి బిచ్య నాయక్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల అభ్యంతరాలు, గ్రామస్థుల ఆందోళనలను ప్రభుత్వం గౌరవించి జీవో--641పై పునర్విమర్శ చేయాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన, శాంతియుత ప్రజాస్వామ్య మార్గంలో తమ స్వరాన్ని వినిపించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.లంబాడి--బంజారా యువత,మహిళలు,రైతులు, కార్మికులు,ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు ఐక్యంగా పాల్గొని ఉద్యమానికి బలం చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో జరిగే శాంతియుత ఉద్యమాలే ప్రజాస్వామ్యానికి బలమని పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుంచి భాగస్వామ్యం కావాలని ప్రతి కుటుంబం నుంచి ఒక ప్రతినిధి అనే నినాదంతో ఉద్యమాన్ని విజయవంతం చేయాలని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని బిచ్య నాయక్ విజ్ఞప్తి చేశారు.

# రాజ్ కుమార్ ని నడిరోడ్ మీద పబ్లిక్ లో. ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ .

చిన్నోళ్ల అనంతయ్య
సామాజిక ఉద్యమ నాయకులు
సింగపాగ జంగయ్య
టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు
చెన్నగళ్ల శ్రావన్ కుమార్
సీనియర్ నాయకులు



**నందిగామ, జూలై 11(ప్రజాజ్యోతి):** షాబాద్ మండల పరిధిలో దైవాల గూడా గ్రామానికి చెందిన 6 గురు ని పొట్టన పెట్టుకున్న రాజ్ కుమార్ ని పబ్లిక్లో చంపాలి.

అభం శుభం తెలియని పసి బిడ్డలని. భార్య మరియు మైనర్ అమ్మాయిని అమ్మాయి తల్లి ని వాళ్ళ నాన్నమ్మను. అతి కిరాతకంగా చంపడం చాలా బాదకు గురి చేసింది . కంప్యూటర్ యుగంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం చాల్లా విడ్డురంగా ఉంది.

గతంలోనే రాజ్ కుమార్ అనే వ్యక్తి మమ్ములను చంపుతామని బెదిరిస్తున్నాడు అని అమ్మాయి స్థానిక పోలీస్ లను ఆశ్రయించినపుడు అపుడే రాజ్ కుమార్ మీద చర్య తీస్కొని ఉంటే మరియు బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పిస్తే ఇవుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని బాధితులు మరియు గ్రామస్థులు అనుమానిస్తున్నారు.ఇప్పటికైనా రాజకుమార్ ని ఎన్ కౌంటర్ చేయాలనీ అపుడే మరణించిన వ్యక్తులకు మనశాంతి కలుగుతుందని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# యాదగిరిగుట్ట ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై12,(ప్రజాజ్యోతి):** యాదగిరిగుట్ట ట్రస్ట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రస్ట్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తూ,లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులతో ట్రస్ట్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తన మిత్రుడు యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు మల్లయ్య ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# షాబాద్ ఆరు హత్యలకు పోలీసుల వైఫల్యమే స్పష్టంగా కనిపిస్తుంది

రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి
బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్



**కొత్తూరు జులై 11 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్ బాలికపై పోక్సో కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన నిందితుడు బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నప్పటికీ, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.పోలీసుల నిర్లక్ష్యమే ఈ దారుణ ఘటనకు కారణమైందని విమర్శించారు. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే పూర్తి భద్రత కల్పించాలని,ఫిర్యాదును పట్టించుకోని బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేసి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే,ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. షాబాద్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హోంశాఖ బాధ్యతలు గతంలో దిశ కేసులో తీసుకున్న చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు

# పోక్సో కక్షతో నరమేధం..!

**ఒకే రాత్రిలో ఆరు హత్యలు..**
**కేసు పెట్టిన కుటుంబంతో పాటు భార్య, ఇద్దరు చిన్నారులనూ కడతేర్చిన రాజ్‌కుమార్**
**ఆరుగురిని చంపా.. నేనూ చనిపోతా' అంటూ తండ్రికి ఫోన్..**
**పది బృందాలతో పోలీసుల వేట**
**సీఐ, ఎస్సైపై సస్పెన్షన్..**
**బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టు**









**చేవెళ్ల, జూలై 11(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం శుక్రవారం అర్ధరాత్రి రక్తసిక్తమైంది. తనపై నమోదైన పోక్సో కేసుపై కక్ష పెంచుకున్న రాజ్‌కుమార్(30), ప్రతీకారంతో ఊగిపోయి ఒకే రాత్రిలో ఆరుగురిని హత్య చేశాడు. కేసు పెట్టిన కుటుంబంలోని ముగ్గురిని పొట్టనబెట్టుకున్న అనంతరం, సొంత భార్య సరిత(30), కుమారులు పరీక్షిత్(3), దైవిక్షిత్(2)లను కూడా దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

**పోక్సో కేసే ప్రతీకారానికి కారణం**

మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై మే 16న షాబాద్ పోలీస్ స్టేషన్‌లో రాజ్‌కుమార్‌పై పోక్సో కేసు నమోదైంది. 15 రోజుల రిమాండ్ తర్వాత బెయిల్ పై బయటకు వచ్చాడు. శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకుని ముందుగా ఫిర్యాదు చేసిన లక్ష్మిపై దాడి చేసి హత్య చేశాడు. అడ్డొచ్చిన రుక్మమ్మను కూడా హతమార్చాడు. అనంతరం మైనర్ బాలికను బలవంతంగా తీసుకెళ్లి దైవాలగూడ సమీపంలోని చెరువు వద్ద హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**సొంత కుటుంబాన్నీ వదల్లేదు**

అక్కడితో ఆగని రాజ్‌కుమార్ తన ఇంటికి వెళ్లి భార్య సరిత చిన్నారులు పరీక్షిత్, దైవిక్షిత్ లను కూడా కిరాతకంగా హత్య చేసి పరారయ్యాడు. వరుస హత్యలతో షాబాద్ ఒక్కసారిగా భయాందోళనలకు గురైంది.

**'ఆరుగురిని చంపా'... తండ్రికి ఫోన్**

హత్యల అనంతరం రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి "ఆరుగురిని చంపాను... నేనూ ఆత్మహత్య చేసుకుంటున్నాను" అని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. అనంతరం పోలీసులు భారీ ఎత్తున గాలింపు ప్రారంభించారు.

**పోలీసులపై వేటు**

పోక్సో కేసు నమోదైనప్పటికీ నిందితుడిని అరెస్టు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. విచారణ అనంతరం షాబాద్ సీఐ కాంత రెడ్డి, ఎస్సై రమేష్‌లను ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి సస్పెండ్ చేశారు.

**రూ.2 లక్షల బహుమతి**

నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతి ప్రకటించిన పోలీసులు, పది ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నారు.

**పరామర్శకు వెళ్తున్న నేతల అరెస్టు.. ఉద్రిక్తత**

బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, పట్నం నరేందర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు షాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట బంధువులు, గ్రామస్థులు ఆందోళనకు దిగగా, భారీ ట్రాఫిక్ స్తంభించింది.

**పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యే కునిరసన సెగ**

బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లిన స్థానిక ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే డౌన్ డౌన్ గో బ్యాక్ ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మీదికి ఒక్కసారిగా జనం రావడంతో పోలీసులు అప్రమత్తమై ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించారు. ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి..!

**నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమార్ గౌడ్**



**నందిగామ, జూలై 11 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేపల్లి కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సప్పగూడ నుండి నందిగామ డబుల్ రోడ్డుకు రూపాయలు 7.30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నందిగామ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని నూతన భవన నిర్మాణానికి 2.20 కోట్లు మంజూరు అవ్వడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర అట్యా-పట్యా ఛాంపియన్ షిప్ కు వ్యాస్ మోడల్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 11(ప్రజాజ్యోతి)** కుంట్లూరు లోని వ్యాస్ మోడల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు వి. యజ్ఞ, పి.అభిరూపా,సి. మణిచందన,శివం కుమార్,ఆర్.సత్విక్ లు సిద్దిపేటలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ రాష్ట్ర అట్యా-పట్యా ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.సర్వేశ్వర్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పిఈటి కే.మహేష్, కోచ్ హెచ్,నీలేష్ లు కూడా విద్యార్థులను అభినందిస్తూ విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు, పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## బోటు ప్రమాదంలో తెలుగువారి మృతి సహాయ కార్యక్రమాలకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద:** వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్భాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు.ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## బధిర ఉద్యోగుల సేవాభావం, ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలి:

**కరీంనగర్ :** తెలంగాణ ఎన్జీవోల సంఘం అనుబంధ బధిర ఉద్యోగుల రాష్ట్ర సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్‌లోని టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథి దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం ఉంటుంది గానీ, సేవాభావం, క్రమశిక్షణ, నిజాయితీ, ప్రతిభలో ఎలాంటి లోపం ఉండదు" అని పేర్కొన్నారు. బధిర ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, బదిలీలు తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు టీఎన్జీవోల సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ ,మాత శిశు సంరక్షణ ,అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు .

## సర్ ప్రక్రియపై తాండూరు ఆర్డీఓ సమీక్ష

**-సమావేశంలో పాల్గొన్న తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి**



**తాండూరు జులై 11 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా తాండూర్ ఆర్డీఓ అనిత అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే పార్టీ తరఫున బీఎల్ఏలను ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక కౌన్సిలర్లు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని వివరించారు.కొన్ని ప్రాంతాల్లో కౌన్సిలర్లు వాలంటీర్లను కూడా నియమించి, సర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న విషయాన్ని కూడ ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిదంగా స్వచ్ఛంద సంస్థలు,విశ్రాంతి ఉద్యోగుల సహకరం ఉంటే సర్ ప్రక్రియ మరింత వేగవంతంగా కొనసాగే అవకాశం ఉందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో కౌన్సిలర్స్, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నట్లు చెప్పారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించండి

**ఓటు హక్కు కోల్పోకుండా ఓటరూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపాలి కౌన్సిలర్ దావలగారి గోపాల్‌రెడ్డి**



**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు గడువు తేదీలోపు ఎన్యూమరేషన్ పత్రాలను తప్పనిసరిగా నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని 8వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, నిర్లక్ష్యం వల్ల ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిత్తరి సత్తి (రవికుమార్)తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**మేడ్చల్, జూలై 11 (ప్రజాజ్యోతి):** ఇటీవల మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. శనివారం సబ్ ఇన్స్పెక్టర్ భానుచందర్ గౌడ్ ఘటన యొక్క వివరాలు మీడియాకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధి అత్వెల్లిలో గత నెల 27 తెల్లవారుజామున ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదంలో గాయపడగా, చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించమని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. చికిత్స పొందుతూ గాంధీ ఆస్పత్రిలో ప్రమాదానికి గురైన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని అన్నారు. వ్యక్తి వివరాలు తెలిసినవారు మేడ్చల్ పోలీసులను సంప్రదించాలని సబ్ ఇన్స్పెక్టర్ భానుచందర్ గౌడ్ సూచించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ముఖ్యమంత్రికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం

## - మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**కొత్తగూడెం :** అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా చింతకాని పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులను దూషించడం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలు అమలు చేయడం చేతగాని ముఖ్యమంత్రి, కేసీఆర్, కేటీఆర్,



హరీష్ రావు లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, నేటి కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో దివాలా తీసి అప్పులపాలు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతనైతే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టులపై కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రిని ప్రజలు అసహ్యించుకుంటున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో పది స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలపై అవాకులు చవాకులు పేలితే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, అనుదీప్, రాజు గౌడ్, రవిచంద్ర, సిందూ తపస్వి, లావుడియా సత్యనారాయణ, కొట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ మరచిపోయారా..? ఇక ఆందోళన అవసరం లేదు..!

## వనస్థలిపురంలో వినూత్నంగా హెల్మెట్ బ్యాంక్ ప్రారంభం.

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 11(ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పనామా వద్ద వినూత్న రీతిలో హెల్మెట్ బ్యాంక్ అనే కార్యక్రమాన్ని శనివారం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి వి.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎల్బీనగర్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి వి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటి నుండి హెల్మెట్ ధరించకుండా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ హెల్మెట్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని వాహనదారులను గుర్తించి వారి నుండి ఆధార్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఇతర తగిన ధ్రువీకరణ పత్రాలను స్వీకరించి తాత్కాలికంగా హెల్మెట్ అందజేస్తారన్నారు. అనంతరం వాహనదారులు 24 గంటలలో తమ సొంత హెల్మెట్ ధరించి వచ్చి తీసుకున్న హెల్మెట్ ను హెల్మెట్ బ్యాంకులో తిరిగి జమ చేయాల్సి ఉంటుందన్నారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కాదని ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. శిక్షలు విధించడం కంటే ప్రజల్లో బాధ్యతాయుతమైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రజల ప్రాణభద్రతే లక్ష్యంగా వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వినూత్న కార్యక్రమాన్ని స్థానికులు




అభినందించారు. రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, ఎస్ఐలు బొలిశెట్టి శ్రీనివాస్, యాదయ్య, ఏఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత ఐటీ పరిశ్రమ “ఏఐ యాజ్ ఎ సర్వీస్” దిశగా ముందుకు సాగాలి

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత కింద భారత ఏఐ, సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ వృద్ధిలో హైదరాబాద్ పాత్ర కీలకం: కేంద్ర మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్

1Ïష్ట్ర జీబశ్రీఎ, ౧ఎ౧వతీఖుమ్ఖు౧

భారత్ సొంతమైన విశ్వసనీయ ప్రపంచ ఖ్యాతిని, నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను సద్వినియోగం చేసుకుంటూ... భారత ఐటీ పరిశ్రమ సాఫ్ట్‌వేర్ సేవల ఆధారిత నమూనా నుంచి “ఏఐ యాజ్ ఏ సర్వీస్” నమూనాకు మారాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వేలు, సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హెచ్‌వైఎస్ఈఏ) ఆధ్వర్యంలో “వికసిత్ భారత్–2047 నిర్మాణంలో సాంకేతికత పాత్ర” అనే అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండస్ట్రీ లీడర్ టౌన్‌హాల్‌లో శ్రీ వైష్ణవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమం అనంతరం పరిశ్రమ ప్రముఖులతో రౌండ్‌టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ వైష్ణవ్‌తో పాటు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

పరిశ్రమల ప్రముఖులనుద్దేశించి శ్రీ అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వికసిత్ భారత్–2047 దార్శనికతకు అనుగుణంగా కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో తయారీ, అధునాతన మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారత తదుపరి దశ వృద్ధి సాధ్యమవుతోందన్నారు.

ఐటీ పరిశ్రమను కృత్రిమ మేధ మౌలికంగా మార్చేసిందని పేర్కొంటూ... ప్రతీ కొత్త ఏఐ నమూనా కొత్త సామర్థ్యాలనూ, అవకాశాలనూ తీసుకువస్తుందన్నారు. పరిశ్రమలను అర్థం చేసుకోవడం, సమస్యలను గుర్తించడం, సమర్థమైన సాంకేతికత ఆధారిత పరిష్కారాలను అందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సంపాదించిన విశ్వాసమే భారత్ అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

వ్యూహాత్మక మార్పు ఆవశ్యకతను ప్రధానంగా ప్రస్తావిస్తూ... భారత ఐటీ పరిశ్రమ ఇప్పుడు సాఫ్ట్‌వేర్-యాజ్-ఎ-సర్వీస్ నమూనాను దాటి, ఏఐని ఒక సేవగా అందించే (ఏఐ యాజ్ ఎ సర్వీస్) నమూనా దిశగా పరిణామం చెందాలని శ్రీ వైష్ణవ్ సూచించారు. పరిశ్రమల, విద్యాసంస్థల మధ్య సన్నిహిత సహకారంతో ఈ పరివర్తనను ముందుకు నడిపించాలని ఆయన కోరారు. ఇటీవలి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ... కృత్రిమ మేధలోని తాజా పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, ప్రభుత్వ భాగస్వామ్యంతో నాస్కామ్ ఒక సమగ్ర ఏఐ పాఠ్యప్రణాళికను అభివృద్ధి చేసిందని తెలిపారు. దానిని విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈతో పంచుకున్నామని శ్రీ వైష్ణవ్ వివరించారు.

సెమీకండక్టర్ల తయారీ రంగంలో దేశం సాధించిన పురోగతిని వివరిస్తూ, 1960ల నుంచే భారత్ ఒక సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించాలని ఆకాంక్షించిందన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రత్యేక కృషి వల్ల ఆ దార్శనికత ఇప్పుడు వాస్తవరూపం దాల్చిందని శ్రీ వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం 12 సెమీకండక్టర్ తయారీ ప్లాంట్లు వివిధ అభివృద్ధి దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటిలో మూడు ప్లాంట్లు ఇప్పటికే జపాన్, యూరప్, దేశీయ మార్కెట్లకు ఎగుమతి అవుతున్న చిప్‌లను ఉత్పత్తి చేస్తున్నాయనీ ఆయన వివరించారు.

దేశంలో అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ డిజైన్ వ్యవస్థ, దానికి తోడు ప్రపంచవ్యాప్తంగా నిపుణుల కొరత ఉండటం ఐటీ పరిశ్రమకు ముఖ్యమైన అవకాశాన్ని కల్పిస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. వినూత్నమైన సెమీకండక్టర్ పరిష్కారాలను



రూపొందించడం కోసం ఎలక్ట్రానిక్స్, ఐటీ, డిజైన్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ రంగాల్లో తమకున్న బలాన్నీ, అనుభవాన్నీ ఉపయోగించుకోవాలని ఆయన కంపెనీలను ప్రోత్సహించారు. ప్రతిభావంతుల లభ్యతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం 315 విశ్వవిద్యాలయాలకు అధునాతన సెమీకండక్టర్ డిజైన్ సాధనాలను అందుబాటులోకి తెచ్చిందనీ శ్రీ వైష్ణవ్ తెలిపారు.

ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంపై శ్రీ వైష్ణవ్ మాట్లాడుతూ... ఈ రంగంలో భారత్ అపూర్వ వృద్ధిని సాధిస్తోందన్నారు. గత సంవత్సరం మొబైల్ ఫోన్లు దేశంలోనే అతిపెద్ద ఎగుమతి విభాగంగా ఆవిర్భవించాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం విలువ ప్రస్తుత రూ. 13 లక్షల కోట్ల నుంచి సమీప భవిష్యత్తులోనే రూ. 20 లక్షల కోట్లకు విస్తరిస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఒక్క తెలంగాణలోనే, కేంద్ర ప్రభుత్వం 104 ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీల ఏర్పాటుకు మద్దతునిచ్చిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. నాలుగు ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లనూ మంజూరు చేసిందనీ, ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)నీ ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు.

# నిజమైన ఓటరు నష్టపోకూడదు -- ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను వినియోగించుకోండి: రామకృష్ణారెడ్డి

## పరిగి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ల పరిశీలన -- ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి బిఎల??వో లకు అందజేయాలని సూచన

**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేపల్లి రామకృష్ణారెడ్డి శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఒక్క నిజమైన ఓటరు కూడా నష్టపోకుండా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బిఎల??వోలకు అందజేయాలని సూచించారు.

ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు హెల్ప్ డెస్క్‌లను సందర్శిస్తే అక్కడే సహాయం అందించి ఫారాలను పూర్తి చేయిస్తారని తెలిపారు. ఓటరు నమోదు, సవరణలు లేదా ఇతర సందేహాలు ఉంటే నేరుగా బిఎల??వోలను సంప్రదించాలని సూచించారు.

పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి వార్డులో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నియమించిన బిఎల్ఏ లు తమ తమ బూత్‌ల పరిధిలో బిఎల??వో లతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని



పార్టీ నాయకులకు సూచించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి ఎజాజ్, బాదం అఖిల శ్రీనివాస్, బిఎస్ఏ లు నాగరాజు, మీర్జా, అనిల్, మల్లేష్, మణికంఠ, బాలు, సత్తయ్య, గౌతం, రవికాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న డబుల్ రోడ్డు పనులు

-30 కోట్ల నిధులతో బషీరాబాద్--కరణ్‌కోట్ రహదారి అభివృద్ధి

-జీవన్గి నుండి తాండూర్ కు 18 కిలోమీటర్లు

-త్వరితగతిన కల్వర్టుల నిర్మాణం

-సంతోషం వ్యక్తం చేస్తున్న జీవన్గి గ్రామ రైతులు

-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

**బషీరాబాద్, జులై 11 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ నుంచి కరణ్‌కోట్ వరకు రూ.30 కోట్ల వ్యయంతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం రహదారిపై కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటంతో పనులు త్వరితగతినపూర్తవుతాయని అధికారులుభావిస్తున్నారు. ఈరహదారిపూర్తయితే బషీరాబాద్, గంగ్వార్, క్యాద్గిర నవాంద్గి జీవన్గి, తదితర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగడంతో పాటు రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉండేది భారీగా వర్షాలు పడితే 8 రోజుల వరకు పొలాలకు వెళ్లాలంటే కష్టంగా ఉండేది ఈ డబుల్ రోడ్డు తో వర్షాలు కురిస్తే కూడా పొలాలకు వెళ్లడానికి ఏ ఇబ్బందులు లేకుండా వెళ్తామని జీవన్గి గ్రామస్తులు కాగ్న



అవతల ఉన్న పొలాలు ఉన్న రైతులు సంతోష వ్యక్తం చేస్తున్నారు. పండించిన పంటలను తాండూరుకు తీసుకు వెళ్లడానికి కూడా18 కిలోమీటర్లు అవుతుందని మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.జీవన్గి గ్రామ రైతులు మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ పనులకు కృషి చేసి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే భుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

# గ్రామాభివృద్ధే నా ధ్యేయం

సర్పంచ్ జుట్టు రామస్వామి

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**చేవెళ్ల జూలై 11 (ప్రజా జ్యోతి):** గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. శనివారం పంచాయతీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

బీరప్పగడ్డ డివిజన్ లో 'ఎస్ఐఆర్' (సర్ ) ఫామ్స్ ఫిల్లింగ్‌పై విస్తృత అవగాహన సదస్సు

బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆకిటి ఆగం రెడ్డి



**ఉప్పల్,జులై12,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యం లో ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) (సర్ ) ప్రోగ్రాంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఒక ప్రత్యేక అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. బీరప్పగడ్డ ముస్లిం బస్తీలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది. డివిజన్ పరిధిలో ఇప్పటికే 80% ఎస్ఐఆర్ ఫామ్స్ పంపిణీ పూర్తి కాగా, వాటిని ఎలా నింపాలో తెలియక చాలా మంది ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన ఆకిటి ఆగంరెడ్డి ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక వాలంటీర్లను ఏర్పాటు చేసి, ఫామ్‌లను సులభంగా ఎలా పూర్తి చేయాలో బస్తీ వాసులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ ఆకిటి ఆగంరెడ్డి మాట్లాడుతూ “ఓటు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. ఈ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి, ఎవ్వరూ కూడా ఓటు లేకుండా ఉండిపోకూడదు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ మా అవేర్నెస్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదిస్తే, వారి ఓటును ఎలా కాపాడుకోవాలో మా బృందం స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ ఫామ్ ఫిల్లింగ్ ప్రక్రియ పూర్తిగా ముగిసేంతవరకు బీరప్పగడ్డ డివిజన్‌లో ఈ హెల్ప్ డెస్క్ నిరంతరాయంగా కొనసాగుతుంది అని తెలిపారు” ఈ అవగాహన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్ ముదిరాజ్, ఫహీమ్, తూర్పాటి జంగయ్య మైనారిటీ నాయకులూ ఫహీమ్, దుర్గ మైనారిటీ సోదరులు, బస్తీ వాసులు బీరప్పగడ్డ డివిజన్ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విభిన్న ఆలోచనలు, స్పష్టమైన లక్ష్యంతో పనిచేయాలి

– సీఎంఆర్ కళాశాలలో ఘనంగా 21వ గ్రాడ్యుయేషన్ డే

– పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, జూలై 11 (ప్రజాజ్యోతి):** ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయ ఘట్టమైన 21వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయ సిఎంఆర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, నిరంతర అభ్యాసం విజయానికి కీలకమని తెలిపారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవడమే కాకుండా, విభిన్న ఆలోచనలతో పనిచేయాలని సూచించారు. అనంతరం పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు, ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రత్యేక పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టభద్రులందరూ తమ వృత్తి జీవితంలో నైతిక విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తామని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. కళాశాల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రులు తమ విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సహకరించిన ముఖ్య అతిథులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా సప్త భజన ముగింపు -- అన్నదాన కార్యక్రమం



**యాలాల (జూలై 11) ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జుంటుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ఏడు రోజుల పాటు నిర్వహించిన సప్త భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యుడు రఘువేందర్ రావు ఆధ్వర్యంలో భక్తులకు విశాలమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి, దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు, శ్యామ్ సుందర్ రావు, రఘువేందర్ రావు, రాధికా జ్యోతి రామరావు, అక్కంపల్లి సర్పంచ్ లక్ష్మిరాములు, భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, సప్త భజనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న భక్తులు రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు.
కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## పరిగి నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.79 శాతం పూర్తి..

2.75 లక్షలకుపైగా ఫారాల పంపిణీ పూర్తి -- డిజిటలైజేషన్ 27.35 శాతానికి చేరిక



**పరిగి, జూలై 11** : భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ దాదాపు పూర్తయింది. శనివారం సాయంత్రం 4 గంటల వరకు అందిన గణాంకాల ప్రకారం మొత్తం 2,76,260 మంది ఓటర్లకు ముద్రించిన ఎన్యుమరేషన్ ఫారాల్లో 2,75,675 ఫారాలు పంపిణీ చేయగా, ఇది 99.79 శాతం నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే గండీడ్, మొహమ్మదాబాద్, చౌడాపూర్ మండలాల్లో 100 శాతం ఫారాల పంపిణీ పూర్తయింది. పరిగి మండలంలో 58,815 ఫారాలకు గాను 58,790 ఫారాలు, దోమ మండలంలో 44,813 ఫారాలకు గాను 44,560 ఫారాలు, కుల్కచర్ల మండలంలో 38,786 ఫారాలకు గాను 38,616 ఫారాలు, పూడూరు మండలంలో 44,137 ఫారాలకు గాను 44,001 ఫారాలు పంపిణీ చేశారు.
డిజిటలైజేషన్ ప్రక్రియ కూడా వేగంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు మొత్తం 75,570 ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటలైజ్ చేయగా, ఇది 27.35 శాతానికి చేరుకుంది. పూడూరు మండలం 31.90 శాతంతో డిజిటలైజేషన్‌లో ముందంజలో ఉండగా, చౌడాపూర్ 29.36 శాతం, గండీడ్ 27.81 శాతం, కుల్కచర్ల 26.34 శాతం, దోమ 26.60 శాతం, పరిగి 25.36 శాతం, మొహమ్మదాబాద్ 24.96 శాతంతో కొనసాగుతున్నాయి.
ఎన్నికల అధికారులు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. నిర్దేశిత గడువులోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## చెత్త సేకరణ వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి

-డ్రైవర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు



**తాండూరు జులై 11 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం అంతారం గ్రామ సమీపంలో చెత్త సేకరణ వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ తెలిపిన వివరాలు ప్రకారం తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన తాంద్ర కిష్టప్ప గ్రామం నుండి తాండూరు వైపు కాలినడకన వస్తుండగా చెత్త సేకరణ చేసే మినీ ఆటో నంబర్ టి జి 34 టి 1627 గల వాహనాన్ని డ్రైవర్ కాష నాగరాజు అతివేగంగా నడపడంతో రోడ్డుపైన వెళ్తున్న కిష్టప్ప ను ఢీ కొట్టినట్లు చెప్పారు. గమనించిన స్థానికులు తాండూర్ జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా కిష్టప్ప ను అక్కడి వైద్యులు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించాలని చెప్పారు. మృతుడు కిష్టప్ప కుమారుడు తాంద్ర శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

## బి.టి.ఎస్ కాలనీలో డీఆర్ఓ స్వర్ణలత పర్యటన

- ఎస్ఐఆర్ ఫారమ్‌పై ప్రజల సందేహాలకు పరిష్కారం



**వికారాబాద్, జూలై 11(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు బి.టి.ఎస్ కాలనీలో శనివారం జిల్లా రెవెన్యూ అధికారిణి మున్సిపల్ ఇన్‌ఛార్జ్ స్వర్ణలత పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, స్థానిక సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ దుశెట్టి రవికుమార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీలో నెలకొన్న పలు క్షేత్రస్థాయి సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) ఫారమ్‌కు సంబంధించిన విషయాల్లో ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు, ఎస్ఐఆర్ ఫారమ్‌కు సంబంధించిన అన్ని అనుమానాలను త్వరలోనే నివృత్తి చేసి, ప్రజలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనతో కాలనీవాసుల్లో కొంత నమ్మకం కలిగిందని, సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తమైంది.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా సప్త భజన ముగింపు

జుంటుపల్లి రామయ్య సన్నిధిలో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి



**యాలాల (జూలై 11) ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జుంటుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ఏడు రోజుల పాటు నిర్వహించిన సప్త భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది.సప్త భజన ముగింపు సందర్భంగా ఆర్‌బీఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "రెండో భద్రాద్రిగా పేరుగాంచిన జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.తెలంగాణ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోంది" అని తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జుంటుపల్లి రమేష్ గౌడ్,అక్కంపల్లి సర్పంచ్ లక్ష్మిరాములు దేవాలయ అర్చకులు,భజన మండలి సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## పెద్దేముల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నారాయణగౌడ్

-సర్పంచుల సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు చెప్పిన నాయకులు



**పెద్దేముల్ జులై 11 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండల సర్పంచ్ ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రోజు ఏర్పాటు చేసిన సర్పంచుల సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తట్టెపల్లి సర్పంచ్ నారాయణగౌడ్ ను అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా కందనెల్లి తండా సర్పంచ్ రాథోడ్ ఆనంద్ నాయక్ ను ఎన్నుకున్నారు. అదేవిదంగా సర్పంచుల సంఘం మహిళా ఉపాధ్యక్షులుగా మారేపల్లి సర్పంచ్ యం సునీత, జనరల్ సెక్రెటరీ గా డి అశక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా సుమిత్రా రాథోడ్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం నూతన అధ్యక్షుడు నారాయణగౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అందరం కూడ ఐక్యంగా ఉండి అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చూస్తామన్నారు.సర్పంచుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పి. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల సంఘం ఏర్పాటు చేయడం శుభపరిణామం అని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సందల్ ముబారక్ ఉత్సవాలకు ఏర్పాట్లు.. దర్గా పరిసరాల్లో అభివృద్ధి పనులు పరిశీలించిన ముద్దం నర్సింహ యాదవ్

భక్తుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న గోడ తొలగింపు.. దర్గా పెద్దల అభినందనలు



బోయిన్ పల్లి,జూలై 11.(ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని దర్గా హజ్రత్ సయ్యద్ నసురుద్దీన్ షా ఖాద్రీ లో నిర్వహించనున్న సందల్ ముబారక్ ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా దర్గా పరిసరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పరిశీలించారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాకపోకలు సాఫీగా సాగేందుకు అడ్డుగా ఉన్న గోడను జేసీబీ సహాయంతో తొలగించే పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా దర్గా పెద్దలు, స్థానిక ప్రజలు ముద్దం నర్సింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సందల్ ముబారక్ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఆయన అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అప్సర్, సలీం, ఇర్ఫాన్, ఇలియాజ్, సయ్యద్ అమీన్, సయ్యద్ అహ్మద్, గౌస్ పాషా, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించిన అధికారులు

ఆర్ఎస్ఐ ప్రక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 11** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చాకల్ పల్లి మరియు పుర్సంపల్లి గ్రామాలలో ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో సోమలింగం ఆర్ఐ రవికుమార్ మరియు బి ఎల్ ఓ లతో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కుని ప్రతి ఒక్కరు పొందాలని,గ్రామాలలో ఉన్న యువత మరియు బి ఎల్ ఏ లు అందరు కూడా ఎస్ ఆర్ ఐ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్ ఆర్ ఐ ఫామ్స్ ను దగ్గరుండి నింపాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని దానికి సంబంధించిన ఫారం ను కూడా నింపి బిఎల్ఓ కు ఇవ్వాలని సూచించాడు.అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఎస్ఆర్ఐ ఫారమ్ ని బి ఎల్ ఓ కు నింపి ఇవ్వాలని లేకపోతే తమ ఓటు హక్కును కోల్పోతారని తెలియజేశాడు,హైదరాబాద్ మరియు ముంబై తదితర ప్రాంతాలలో ఉండే మన మండల వాసులు అందరు కూడా వారికి సంబంధించిన వారితో ఈ ఎస్ ఆర్ ఐ ఫారంలను ఫిలప్ చేయించి బిఎల్ ఓ లకు అప్పగించాలని తెలియజేశాడు,ఈ మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని సూచించాడు.ఈ కార్యక్రమంలో పుర్సంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సర్ నమోదు ప్రక్రియ గడువులోపు పూర్తి చేయాలి

-ఓటర్లు హెల్ప్ డెస్క్ ల సహాయం తీసుకోవాలి
-బీఎల్ఓ లు ఓటర్ల నమోదును పారదర్శకంగా నిర్వహించాలి.
-జులై 14లోపే బిఎల్ఓ లకు పూర్తి చేసిన పత్రాలను అందించాలి
-తాండూరు ఆర్డీఓ అనిత



**తాండూరు జులై 11 ప్రజా జ్యోతి :-** తాండూరు సబ్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న సర్ సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం కోసం ఓటర్లు హెల్ప్ డెస్క్ సహాయం తీసుకోవాలని తాండూరు ఆర్డీఓ అనిత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ నమోదులో ప్రక్రియలో భాగంగా మీ వద్ద ఉన్న సర్ పత్రాలను పూర్తి చేయడంలో ఏవిధమైన సందేహాలు ఉన్న స్థానిక హెల్ప్ డెస్క్ సహాయం తీసుకొని గడువు లోపు పూర్తి చేసి స్థానిక బిఎల్ఓలకు అందజేయల న్నారు. ఓటర్లకు ఏమైనా సందేహాలు ఉంటే సర్ హెల్ప్ డెస్క్ ల వద్ద బిఎల్ఓ లు సహకరిస్తారని తెలిపారు. ఓటర్లందరు కూడ మీ మీ బాధ్యతగా గుర్తించి ఈ నెల 14లోపే అందించాలన్నారు. అదేవిధంగా తాండూరు పట్టణం లోని 36 వార్డులలో గల ఓటర్లందరూ సకాలంలో సర్ ఫారాలను పూర్తి చేయడం కోసం హెల్ప్ డెస్క్ కేంద్రాల వద్దకు తీసుకువచ్చి సరైన ఆధారాలతో పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఓటర్ జాబితాల నుండి మీ ఓటు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.